# 10-01-2012న భోజన విరామ సమయంలో ప్రదర్శనలను జయప్రదం చేయండి

## జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు

- ❖ బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ స్పెక్ట్రమ్ ఛార్జీలను బిఎస్‌ఎన్‌ఎల్‌కు తిరిగి వెంటనే చెల్లించండి.
- ❖ లైసెన్సు సూత్రాలకు విరుద్ధంగా 3జి సర్వీసులను ఇస్తున్న ప్రైవేటు టెలికం కంపెనీల సర్వీసులు రద్దు చేయాలి.

3జి స్పెక్ట్రమ్ మరియు బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ స్పెక్ట్రమ్ లైసెన్సుల కోసం వివిధ టెలికం కంపెనీలకు వేలం నిర్వహించే సందర్భంలో బిఎస్‌ఎన్‌ఎల్/ఎంటిఎన్‌ఎల్‌లకు వేలంలో స్పెక్ట్రమ్ పాడుకునే అవకాశంగానీ, వాణిజ్యపరంగా లాభదాయకంగా వుండే సర్కిళ్ళను ఎంచుకునే అవకాశంగానీ లేకుండా, దేశవ్యాప్త లైసెన్సును ఆయా సర్కిళ్ళలో అధిక మొత్తం చెల్లించినవారితో సమానంగా చెల్లించే ప్రాతిపదికన నిర్ణయించారు. దాంతో బిఎస్‌ఎన్‌ఎల్ బిడబ్ల్యుఎ స్పెక్ట్రమ్ రూపేణా 8313 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. అలాగే 3జి స్పెక్ట్రమ్ లైసెన్సుల పేరుతో మరో 10,186 కోట్లు బిఎస్‌ఎన్‌ఎల్ చెల్లించింది.

అయితే బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ స్పెక్ట్రమ్ కింద బిఎస్‌ఎన్‌ఎల్‌కు ఇచ్చిన స్పెక్ట్రమ్ రాబోయే 5 సం॥లలో కూడా ఎందుకూ పనికిరాని స్పెక్ట్రమ్. అదే ప్రైవేటు టెలికం కంపెనీలకు నాణ్యమైన స్పెక్ట్రమ్‌కు ఇచ్చారు. దీంతో బిఎస్‌ఎన్‌ఎల్ తనకు అలాట్ చేసిన బిడబ్ల్యుఎ స్పెక్ట్రమ్‌ను తిరిగి డిఓటికి ఇచ్చివేసింది. బిడబ్ల్యుఎ స్పెక్ట్రమ్‌కుగానూ బిఎస్‌ఎన్‌ఎల్‌కు లైసెన్సు ఫీజును తిరిగి చెల్లించడానికి డిఓటి అంగీకరించింది. అయితే ప్రస్తుతం బిఎస్‌ఎన్‌ఎల్ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ యూనియన్స్ మరియు అసోసియేషన్స్ డిమాండ్ చేస్తోంది.

### *3జి లైసెన్సుల కుట్ర*

3జి సర్వీసులు ఇచ్చేందుకు ఎయిర్‌టెల్ 13 సర్కిళ్ళకు లైసెన్సు ఫీజు చెల్లించింది. వొడా ఫోను 11 సర్కిళ్ళకు 3జి లైసెన్సులు పొందింది. ఐడియా 9 సర్కిళ్ళకు 3జి లైసెన్సులు పొందింది. అయితే ఈ మూడు కంపెనీలు తమలో తాము ఇన్‌ట్రా సర్కిల్ రోమింగు ఒప్పందాన్ని' కుదుర్చుకుని ఒక్కో టెలికం కంపెనీ 20 సర్కిళ్ళలో 3జి సర్వీసులు ఇస్తున్నాయి. లైసెన్సు సూత్రాల ప్రకారం ఏ సర్కిల్లో అయితే లైసెన్సు పొందారో ఆయా సర్కిళ్ళలో మాత్రమే 3జి సర్వీసులను ఆయా టెలికం కంపెనీలు ఇవ్వాల్సి వుంది. నిజానికి భారతదేశం మొత్తం 3జి సర్వీసులు (బొంబాయి/ఢిల్లీ మినహా) ఇచ్చే లైసెన్సు కేవలం బిఎస్‌ఎన్‌ఎల్‌కు మాత్రమే వుంది. ఇందుకోసం బిఎస్‌ఎన్‌ఎల్ 10,186 కోట్లు చెల్లించగా, ప్రైవేటు టెలికం కంపెనీలు 5000/6000 కోట్లు మాత్రమే చెల్లించాయి.

ఈ రకమైన లైసెన్సు ఉల్లంఘనల వల్ల భారతదేశ ఖజానాకు దాదాపు 20,000 కోట్లు నష్టం వాటిల్లుతోంది. యూనియన్ల/ అసోసియేషన్ల ఒత్తిడితో డిఓటి ఈ విషయంలో ఆలస్యంగానైనా మేల్కొని ఈ మూడు కంపెనీలకు నోటీసులు ఇచ్చి వెంటనే లైసెన్సులు లేని సర్కిళ్ళలో సర్వీసులను నిలిపివేయాలని ఆదేశించింది. అయితే ఈ మూడు ప్రైవేటు టెలికం కంపెనీలు ఈ నోటీసులపై టెలికం డిస్ప్యూట్స్ సెటిల్‌మెంట్ & అప్పిలేట్ అథారిటీ (టిడిఎస్ఎటి)కి అప్పీలు చేశాయి. బిఎస్‌ఎన్‌ఎల్ మరియు డిఓటి, టిడిఎస్ఎటికు ఈ నోటీసులపై విచారించే అధికారం లేదని వాదిస్తూ మూడో పార్టీగా ఇంప్లీడ్ అయ్యాయి.

కాగా ఈ విషయంలో ప్రధానమంత్రి జోక్యాన్ని ఈ ప్రైవేటు టెలికం కంపెనీలు కోరాయి. ఒత్తిడికి లొంగిన ప్రభుత్వం లైసెన్సులు లేని సర్కిళ్ళలో ఆయా ప్రైవేటు టెలికం కంపెనీల నుండి ఆదాయంలో రెవెన్యూని కొంత పెంచి చెల్లిస్తే చాలని ఆదేశించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 3జి లైసెన్సు లేని సర్కిళ్ళలో 3జి సర్వీసులు ఇవ్వకుండా ప్రైవేటు టెలికం కంపెనీలను నిషేధించాలనీ, ఈ కంపెనీల లైసెన్సులు రద్దు చేయాలనీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తోంది.

తేది: 06-01-2012
హైదరాబాద్

**జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ అసోసియేషన్ & యూనియన్స్**
**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**